## క్లుప్తంగా

### మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

రణస్థలం: పర్యావరణ పరిరక్షణకు మొక్కలే జీవనాధారమని హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కన్వీనర్ ఆర్.హరిబాబు అన్నారు. సంచాం గ్రామానికి చెందిన సంస్థ సభ్యుడు కెల్ల శ్రీను పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహాయంతో చెరువు గట్టుపై వంద మొక్కలను సోమవారం నాటారు. గ్రామ సర్పంచ్ రెడ్డి రాము, గ్రామ నాయకులు రెడ్డి అనంద్, మీసాల రాము ఉన్నారు.

### ఆనందపురంలో వైద్య శిబిరం



రోగిని పరీక్షిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఆనందపురం గ్రామంలోని సచివాలయం వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి యశ్వంత్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో రోగుల ఇంటి వద్దకే వైద్య సిబ్బంది వెళ్లి సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ రమాదేవి, ఎంఎల్‌హెచ్ పి.రమ, హెల్త్‌అసిస్టెంట్ పేడాడ సత్తెరాజు ఏఎన్ఎం నాగమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏపీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి అభినందన

శ్రీకాకుళం అర్బన్: ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా లామ్ తాంతీయకుమారి పదవీ బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో శ్రీకాకుళం డీసీసీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి పాల్గొని అభినందనలు తెలిపారు.

### విశిష్ట సేవలకు గుర్తింపు



అవార్డు అందుకుంటున్న హారికా ప్రసాద్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): లయన్స్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం జోనల్ చైర్మన్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హారికా ప్రసాద్ లయన్స్ శ్రీకాకుళం హర్షవల్లి క్లబ్బును స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను విశాఖపట్నంలో ఓ ప్రవేటు హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఔట్‌స్టాండింగ్ పెర్ఫార్మర్ అవార్డు ఆదివారం అందుకున్నారు. ఈయన్ను పలువురు అభినందించారు.

### బైక్ పైనుంచి జారిపడి మహిళకు గాయాలు

- పరిస్థితి విషమం

రణస్థలం: మండల కేంద్రంలోని దన్నానపేట గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం పైనుంచి మహిళ జారిపడి తీవ్రంగా గాయపడినట్టు జె.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్ సోమవారం తెలిపారు. రణస్థలంలోని లక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్న అరికతోట లక్ష్మి.. కుమారుడు దామోదర్‌తో ద్విచక్ర వాహనంపై విశాఖపట్నం వెళ్లి తిరిగి వస్తున్నారు. దన్నానపేట గ్రామ సమీపంలో వాహనం వెనుక కూర్చున్న లక్ష్మి జారి రోడ్డుపై పడిపోవడంతో గాయపడ్డారు. ఆమెను 108 వాహనంపై శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు పోలీసులు చెప్పారు.

### ధర్నా విజయవంతం చేయాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: పంచాయతీల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కేటాయించిన ప్రతీపైసా నేరుగా పంచాయతీ సర్పంచ్ అకౌంట్లో నమోదుకావాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ఈ నెల 10న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, వెంకటేశ్వరరావు, పూడి బాలాదిత్య, చెల్లయ్య, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రత్యేక అలంకరణలో గౌరీపరమేశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద బాదుర్లపేటలో గౌరీపరమేశ్వర స్వామి ఆలయంలో అధిక శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అంతకుముందు అర్చకులు ఎల్.రవికుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## సంక్షేమ ఫలాలతో

# గడపగడపలో సంతోషం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- పాతర్లపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు అందజేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం పాతర్లపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వగ్రామం కావడంతో ప్రజలంతా భారీగా స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రేషన్‌కార్డు వారీగా చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. పథకాలన్నీ అందాయా..లేదాఅని అడిగి తెలుసుకున్నారు. ఏమైన సమస్యలుంటే చెప్పాలన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా నేరుగా సంక్షేమ పథకాలను నేరుగా చేరువ చేస్తున్నామన్నారు. సంక్షేమంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రహదారులు, కాలువుల నిర్మాణం, ఇంటింటికీ మంచి నీటి కుళాయిల ఏర్పాటు, నాడు–నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దామన్నారు. మీ ఆదరాభిమానులు ఎల్లవేళలా ఇలానే ఉండాలని స్థానికులను కోరారు. ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాలుగు మండలాల నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, మొదలవలస చిరంజీవి, రొక్కం బాలక్రిష్ణ, మీసాల సీతంనాయుడు, మీసాల వెంకటరమణ, నక్క క్రిష్ణ, సనపల నారాయణరావు, దన్నాన రాజినాయుడు, మీసాల శ్రీనివాసరావు, డోల వెంకటరమణ, మహంతి చినరామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, గ్రామనాయకులు మహంతయ్య, గొర్లె సీతారాం, లొలుగు కృష్ణ, జగ్గురోతు అప్పలనాయుడు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

### ఎంపీ చంద్రశేఖర్‌కు పరామర్శ



పెదబాబును పరామర్శిస్తున్న నాయకులు

లావేరు: విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) చిన్నాన్న.. డాక్టరు సీతారామూర్తి అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలియడంతో మండలానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం చీపురుపల్లి వెళ్లి చంద్రశేఖర్‌ను పరామర్శించారు. పెదలింగాలవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ మాజీ మండల అధ్యక్షుడు లుకలాపు అప్పలనాయుడు, ఎచ్చెర్ల మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దన రెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, రణస్థలం, లావేరు మండలాల పార్టీ మాజీ మండల అధ్యక్షులు పైడి శ్రీనివాసరావు, వట్టి సత్యన్నారాయణ, నాయకులు పతివాడ గురునాయుడు, తరిగొప్పుల శ్రీనివాసరావు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### వార్డు ఎన్నికకు నోటిఫికేషన్

లావేరు: సహపురం పంచాయతీ మూడో వార్డు ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ సోమవారం తెలిపారు. మంగళవారం నుంచి పదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ నామినేషన్లు స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 14న ఉపసంహరణ ఉంటుందన్నారు. అవసరమైతే ఈ నెల 19వతేదీన ఎన్నిక నిర్వహించి..అదే రోజున ఫలితాన్ని వెల్లడిస్తామన్నారు.

### డీవార్మింగ్ డేకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌కుమార్

లావేరు: ఈనెల పదో తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ అన్నారు. లావేరు పీహెచ్‌సీలో వైద్యులు, వైద్య సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలోని 37 పాఠశాలలు, 47 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 4,534 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల్లోపు పిల్లలకు పదో తేదీ మధ్యాహ్నం భోజనం తరువాత ఆల్‌బెండోజోల్ మాత్రలు మింగించాలన్నారు. సమావేశంలో వైద్యులు డాక్టరు మౌనిక, మణిభూషణ్, సీహెచ్‌వో పి.రామ్‌ప్రసాద్, పీహెచ్ఎన్ సుహాసిని, సూపర్‌వైజర్లు బెనర్జీ, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ఆర్ఆర్‌మూర్తి కుటుంబానికి పరామర్శ



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): డీపీఆర్ఓ కార్యాలయంలో పీఆర్ఓగా విధులు నిర్వహించిన ఆర్ఆర్ మూర్తి అకాల మరణం బాధాకరమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. ఆదివారం మూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఫరీదుపేట కొయ్యరాళ్ల కూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణులు, పిల్లల్లో రక్తహీణత ప్రధాన సమస్యగా ఉందని చెప్పారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో పాపినాయడు, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు సత్తారు గోపి, మొదలవలస కృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

రణస్థలం: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారంతో బాలింతలు, గర్భిణుల్లో మంచి ఆరోగ్యం లభిస్తోందని సీహెచ్ రాజాం సర్పంచ్ కంబపు నర్సింహులు రెడ్డి అన్నారు. ఆ గ్రామ సచివాలయంలో టేక్ హోమ్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి శిరీష, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మణరెడ్డి, కోష్ట సెక్టర్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్ రమా, అంగన్‌వాడీ కార్యకర్తలు ముగతమ్మ, అమ్మాజీ ఉన్నారు.

### పనివేళలు పాటించాలి

ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులు విధిగా పని వేళలు పాటించాలని ఏపీవో శోభాదేవి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. మస్టర్లను సక్రమంగా వేయాలని మేట్లకు సూచించారు. చేపడుతున్న పనులకు జియోట్యాగింగ్ చేయాలన్నారు.

### కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): వీఓఏల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని, సీబీఓ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహలక్ష్మి, కార్యదర్శి ఎస్.వి.రమణ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సమాఖ్యల మెర్జింగ్ ఆపాలన్నారు. సమావేశంలో సంఘ నాయకులు దుర్గ, సీతమ్మ, జగన్, అసిరినాయుడు, లక్ష్మి ద్రౌపతి, ప్రభావతి, అనురాధ, మోహన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు వప్పంగి విద్యార్థుల ఎంపిక



జూడో పోటీల్లో ఎంపికైన విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని వప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జూడోలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషాకుమారి సోమవారం తెలిపారు.

ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ఈ నెల 12, 13, 14 తేదీల్లో నెల్లూరులో నిర్వహించ నున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## ముగిసిన సేవాదళ్ శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా సేవాదళ్ సమన్వయకర్త రామచంద్రరావు

శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి బాబా కొలువైన పుట్టపర్తి ప్రశాంత నిలయంలో సేవలకు వెళ్లే సేవాదళ్‌కు విదివిధానాలు తెలియచేసే శిక్షణా కార్యక్రమం ముగిసిందని జిల్లా సేవాదళ్ సమన్వయకర్త సూర రామచంద్రరావు సోమవారం తెలిపారు. వివిధ జోన్ల నుంచి 1200 మందికి శిక్షణ ఇచ్చామని చెప్పారు. పుట్టపర్తికి దేశ విదేశాలనుంచి వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించేందుకు సేవాదళ్ ఏర్పడిందన్నారు. జిల్లా అధ్యక్షుడు వై.లింగరాజు ఆధ్వర్యంలో పూర్ణాహుతితో శిక్షణ ముగించారని తెలిపారు. ప్రతి ఏడాది నవంబర్‌లో జరిగే బాబా పుట్టిన రోజు వేడుకలకు, జనవరి, మార్చి, ఏప్రిల్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు మన జిల్లా నుంచి సేవాదళ్ సభ్యులను పంపిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టెక్కలి జోన్ కన్వీనర్ కె.వి.రమణమూర్తి, జిల్లా మహిళా విభాగం సమన్వయకర్త ఎం.అమ్మాయమ్మ, కన్వీనర్లు మల్లేశ్వరరావు, మధుబాబు, శ్రీనివాసరావు, రామకృష్ణ, అప్పన్న, మార్పు నారాయణమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్యక్రమంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి నాయీబ్రాహ్మణులపై చులకనగా మాట్లాడిన తీరు చాలా బాధాకరమని నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కొరుపూరు గజపతిరావు అన్నారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలో జ్యోతిరావుపూలే కాలనీలో నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాన్ని కించపరిచేలా ఉన్న వాటిని టెలికాస్ట్ చేయడం దారుణమన్నారు. నాయీబ్రాహ్మణ కులానికి చెందిన ఓ రిటైర్డ్ ట్రాన్స్‌పోర్టు అధికారి ప్రస్తావన వచ్చిన సందర్భంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడిన తీరు అవమానకరంగా ఉందన్నారు. తమ జాతిని కించపరిచే వ్యక్తులపై జీవో 50 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు పట్టణ అధ్యక్షుడు గులిమి సింహాచలం, కార్యదర్శి కూర్మాపు కృష్ణప్రసాదరావు, పాపారావు, తాడివలస కొండలరావు, నాగరాజు, శ్రీనివాసరావు, శంకరరావు, చిన్నారావు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ఆదరించాలి



చేతి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: పాశ్చాత్య ఉత్పత్తుల వస్త్రాలకు దూరంగా ఉండాలని, చేనేత వస్త్రాలను ఆదరించాలని శ్రీకాకుళం నగరంలోని హయాతీనగరంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన ఆశ్రమ బాలికల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు ఫ్యాషన్ షో ఏర్పాటు చేశారు. చేనేత ఉత్పత్తులను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కేజీబీవీలో జాతీయ చేనేత దినోత్సవం**

జి.సిగడాం: స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని జిల్లా బాలికల అభివృద్ధి అధికారి(జీసీడీవో) ఎస్.నీరజ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికలకు చేనేతపై అవగాహన కల్పించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి ఉషారత్నకుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఓటర్ల జాబితా మార్పులపై డాక్యుమెంట్ తప్పనిసరి



మాట్లాడుతున్న ఆర్డీవో బి.శాంతి

గార: ఇంటింటా సర్వేలో భాగంగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై డాక్యుమెంట్ తప్పనిసరని ఆర్డీవో బి.శాంతి అన్నారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల సర్వేపై బీఎల్‌వోలు, వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. కొత్త ఓటరు చేర్పించడంపై ఫారం–6 తీసుకోవాలన్నారు. వలంటీర్లను సర్వేలో భాగస్వామ్యులు చేయవద్దన్నారు. మార్పుల కోసం ఫారం–8 తప్పనిసరిగా తీసుకోవాలని, మరణాలుంటే తొలగించాలని, డెత్ సర్టిఫికెట్, కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్‌జీవీ ప్రసాదరావు, వీఆర్‌వో పాల్గొన్నారు.

## విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి సన్యాసినాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: కళాశాల, వసతి గృహాల్లో విద్యార్థులు స్నేహపూర్వకంగా ఉండాలని, సీనియర్లు, జూనియర్లు సోదరభావంతో మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కాంపౌండ్‌లో గిరిజన సంక్షేమ, పోస్ట్‌మెట్రిక్ కాలేజ్ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్ వంటి దురాగతాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 9 వేల మందికి అన్నదానం



ఆహార పొట్లాలు అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్/కల్చరల్: జిల్లా పరిషత్ వద్ద ప్రతి సోమవారం సత్యసాయి భజన మండలి, సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్పందన వినతుల కోసం వచ్చిన దూరప్రాంత వాసులకు అందజేస్తున్న అన్నదానం కార్యక్రమం ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సోమవారం భోజన పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు ఎంతోమందిని బతికిస్తున్నాయన్నారు. ఏడాదిలో సుమారు 9 వేల మంది ప్రయోజనం పొందారని వివరించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, సత్యసాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షుడుఆర్.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా నైరా ఆవిర్భావ దినోత్సవం



జయప్రకాశ్

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలో గల ఆచార్య ఎన్‌జీ రంగా నైరా వ్యవసాయ వ్యవసాయ కళాశాల 34వ ఆవిర్భావ దినోత్సవాలు సోమవారం కళాశాలలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల పూర్వపు విద్యార్థి, రాశీ సీడ్స్ ప్రైవేట్ సంస్థ లిమిటెడ్ సౌత్ ఈస్ట్ వరి ప్రధాన శాస్త్రవేత్త టి.జయప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో విత్తన ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నూతన సాంకేతికను ఉపయోగించుకొని వరిలో కొత్త రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందించాలన్నారు. నైరా వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ డి.శ్రీనివాసులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త కేవీ రమణ, నేతాజీ, డాక్టర్ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

### ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్‌గా సూర్యనారాయణ

లావేరు: రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టరుగా బెజ్జిపురం గ్రామానికి చెందిన దన్నాన సూర్యనారాయణ నియమితులయ్యారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సిఫార్సులతో ఈయన్ని నియమించారు. దీంతో సోమవారం ఎఫ్ఎస్‌సీఎస్ ఎండీ సీహెచ్ మార్కేండేయస్వామి సూర్యనారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, బెజ్జిపురం హైస్కూల్ పీఎంసీ చైర్మన్ దన్నాన రామూర్తి, పార్టీ నాయకుడు దన్నాన అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



సంతవురిటిలో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అదే లక్ష్యంతో పాలన సాగిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా, హెల్త్ క్లినిక్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చునన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆనందపురం గ్రామంలో గ్రామ సచివాలయం, సంతవురిటిలో ఆర్‌బీకే, హెల్త్‌క్లినిక్, పార్కు, కమ్యూటీ హాల్‌ను సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 75 ఏళ్ల క్రితం గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు. ప్రతి పల్లె అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం, తాగు, సాగునీరు అవసరమన్నారు. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వీటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారన్నారు. సీఎం జగన్ తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన అన్నిహామీలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు, పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలోఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల వ్యవసాయసలహామండలి చైర్మన్ మక్క వెంకటసాయి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రంగి అరుణకుమారి, సర్పంచులు బుడారి లక్ష్మణరావు, చిత్తిరి మంజు, వడిశ మహేశ్వరావు, సాకేటి నాగరాజు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, పిల్లల శివకుమార్, పల్లేటి సన్యాసిరావు, నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్, బుడారి ఆదిలక్ష్మి, చందనాల రంగారావు, బాలబొమ్మ శ్రీనివాసరావు, లోకేష్, భూపతి సురేష్‌కుమార్, విక్రం కోటేశ్వరరావు, టంకాల రామకృష్ణ, దారబోయిన వెంకటఅప్పారావు, నల్లి తవిటినాయుడు, పున్నాన అక్కలనాయుడు, వాన వెంకటరమణ, ఎంపీడీవో నిశ్చల, పంచాయతీశాఖ డీఈఈ ఎన్.సీతంనాయుడు, ఏఈఈ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## కషాయాలపై విస్తృత ప్రచారం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా వినియోగించే కషాయాల తయారీపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తమ్మినాయుడుపేట యూనిట్ ప్రకృతి వ్యవసాయం ఇన్‌చార్జి పి.వెంకటరమణ అన్నారు. మెట్టపేటలో సోమవారం కషాయాలు తయరీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. త్వరలో కషాయాలు అమ్మకానికి గ్రామాల్లో ఎన్‌పీఎం షాపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. సిబ్బంది మెట్ట ప్రసాద్ పాల్గొన్నారు.

### యోగా పోటీల్లో సిక్కోలు ప్రతిభ

శ్రీకాకుళం కల్చరల్: తమిళనాడులోని గుమ్మడి పూండిలో కై రాలి యోగా విద్యాపీఠం నిర్వహించిన 17వ యోగా ప్రదర్శన పోటీల్లో శ్రీకాకుళం పట్టణానికి చెందిన సూర్యపతంజలి యోగా కేంద్ర విద్యార్థులు పతకాలతో మెరిశారు. 6 నుంచి 8 ఏళ్ల బాలుర విభాగంలో మాస్టర్ విహాన్ ప్రథమ, బాలికల విభాగంలో అక్షిత ద్వితీయ, 25 నుంచి 35 ఏళ్ల మహిళల విభాగంలో గురుగుబెల్లి శ్రీలత ప్రథమ, 55 ఏళ్లు పైబడిన మహిళా విభాగంలో లగుడు లక్ష్మీ ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని సూర్యపతంజలి యోగా సెంటర్ నిర్వాహకురాలు కోపూరి శ్రీదేవి, శ్రీకాకుళం యోగా అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లగుడు అప్పన్న, బొడ్డేపల్లి దక్షిణామూర్తి అభినందించారు.